కథానిక :

పతితత

శ్రీ గిడుతూరి సూర్యం

కస్తూరిబా హాస్పిటల్. ఎందరెందరు ఎన్నెన్ని పాపాలు చేసినా తల్లిలాగా హృదయంలోకి తీసుకొని హరించుకోగలమనే తెల్లని గోడలు. జీవితాల్లో జరిగిన కల్లోలసంఘటనలను మరపించే ప్రశాంతం. తాము చేసిన పాప ఫలితాలకే ప్రత్యక్షంగా అనుభవిస్తున్నామని గ్రహించి పశ్చాత్తాపబడే రోగులు..... మూల్గులు..... రోగులను చూచే గంట అది. లలిత బాధతో ప్రక్కమీద మూల్గుతోంది. కుమార్తెను చూడ్డానికి తండ్రి గోపయ్య లలితమంచందగ్గరకు వస్తున్నాడు. మాతాపితలను మరపించేటట్టు సేవ చేసే తల్లి, నర్సు తనదగ్గరకు వస్తున్న దేమోనని లలిత కలపోని సంతోషంతో నెమ్మదిగా కళ్లు తెరచింది......ఆశ్చర్యం...ఆమెగుండె ఒక్కసారే ఝల్లుమంది. "నాన్నా! నీవా! నావద్దకు రావొద్దు! వెళ్లిపో! యిక్కడనుంచి వెళ్లిపో." అని లలిత భయంతో పరుపు అంటుకపోయి పలికింది. ప్రక్కనున్నవాళ్లకు ఆశ్చర్యం కలిగింది. ఆమె దిక్కులేని మనిషి కాదని. ఆమె కో తండ్రికూడా ఉన్నాడని వాళ్లకు అర్థమయింది. అయితే! కుమార్తెను తండ్రి చూడ్డానికి వస్తే ఆమె సంతోషించాల్సింది బదులు ఎందుకు భయపడుతోందో వాళ్ల కర్థంకాలేదు.

"తల్లీ! లలితా! నీ తండ్రి నిలా వదలి హాస్పిటల్లోకి వచ్చికూర్చున్నావ్. అందుకు నేనెంత బాధపడుతున్నానో నీకే మర్తమవుతుంది తల్లీ! చూడు. నాకళ్లెలా లోతుకు పోయాయో! నీ వస్తువులన్నీ తాకట్టులోంచి త్వరలో విడిపించుతా! ప్రస్తుతానికి నీ మెళ్లో బంగారుతాడు యివ్వు తల్లీ! నేను అమ్మనులే! నాచిట్టి లలితవు కదూ!"

"నాన్నా నన్ను బాధపెట్టకు. నాదగ్గర ఒక్క వస్తువుకూడా లేదని తెలిసీ అలా మాట్లాడుతావేం! నీకు పుణ్యం ఉంటుంది. నాబాధకు తోడు నీవుకూడా ఎందుకు వేధిస్తావ్. నాన్నా, వెళ్లిపో!"

"అమ్మాయ్! చూడు నా నాలిక తడిలేక ఎలా ఆర్చుకుపోతోందో! మంచిదానవు కదూ!" లలిత బాధతో ఒకసారి మూల్గి "నిన్ను నమ్మే యింతవరకు వచ్చా. ఆ త్రాగుడు దయ్యం నిన్ను వదలకపోవడంచేతనే నీ నోరార్చుకపోవడం. నీసుఖంకోసం మరో ప్రాణిని బాధపెట్టడం ధర్మం కాదు నాన్నా! నన్ను విడిచి వెళ్లిపో! నాన్నా, వెళ్లిపో!" అని పలికి ముఖాన్ని పరుపు కానించింది. ముఖమానినంత మేర కన్నీరే! గోపయ్యకు కోపం వచ్చింది కోపగించుకుంటే వస్తువు రాబట్టుకోవడం కష్టమని ఓపికబట్టాడు.

గోప—లలితా, అప్పులవాళ్లు నన్ను వేపుకుతింటున్నారు! మూడునెలల అద్దె బాకీ ఉన్నాం. ఈ తేళ అద్దె యివ్వకపోతే సామానంతా బయట పారేస్తానన్నాడు. మన పరువు నిలబెట్టడానికయినా నీ వస్తువు యివ్వు తల్లీ! తాకట్టుపెట్టి డబ్బుతెచ్చి బాకీలు తీర్చేస్తా!

లలిత—అబద్ధమాడతావేం నాన్నా! అద్దె సంపూర్ణంగానే నిచ్చేశాను. మెళ్లోమిగిలిన ఒక్క బంగారంవస్తువుకూడా లాక్కున్నావ్! నావద్ద యింకేమీ లేదు. ఎందుకు పీడిస్తావ్. వెళ్లు నాన్నా! పాడుకర్మం నాకు చావయినా వచ్చింది కాదు. అని పలికి కళ్లనీరు కారుస్తోంది. ఏమీ చేయలేని గోపయ్యకు కోపం వచ్చింది. లోలో పల పళ్లు కొరికాడు. ఉగ్రోవం. "లలితా! నామాట విని నీ వస్తువు యివ్వు" అన్నాడు. లలిత మాటాడలేదు. అతని కళ్లు ఆమె బెడ్ ప్రక్కనున్న టేబిలుమీది మందు గ్లాసుపై మళ్లాయి. వెంటనే అతని చేతులు అటువైపుకు నడిచాయ్. "నాన్నా! మందుగ్లాసు! ...నిన్ను యిక్కడ దొంగతనం చేయనివ్వను" అని లలిత గ్లాసును అందుకోబోయింది.

"ఏయ్" అని గోపయ్య భీకరంగా అరచి నిర్దాక్షిణ్యంగా లలితచేయిమీద కొట్టబోయాడు. భయంతో ఆమె కళ్లు మూసుకుంది. గోపయ్య చేతికి గట్టిగా మరొక చేయి తగిలింది. గ్లాసు క్రిందపడి ముక్కలయింది. పగిలిన గ్లాసముక్కలన్నీ కన్నీటిచుక్కలలాగ తెల్లటి మంచెడినుండి జలజలా రాలాయి. ఆమెగుండె రాయయింది. కన్నీరు ఆగింది. ఆమె శాంతంగా పలికింది: "నాన్నా! నీవు నాజీవితాన్నికూడా ముక్కలు చేశావు."

కొత్తగా వచ్చిన వ్యక్తిని చూచి గోపయ్య అన్నాడు. "నీవు యిక్కడకూడా దాపరించావ్. నీవల్లనే నా కుమార్తె చెడిపోయింది. నీ నీతులవల్లనే యీ పాడు యిల తయారయింది. చివరికి తండ్రినికూడా దగ్గరకు రానివ్వడంలేదు. నీవే కారకుడవు. నిన్నేం చేస్తానో చూడు. నీ పరువు నడివీథిలో తీస్తా చూడు" అని డంబాలు పలుకుతూ గోపయ్య బయటకు వెళ్లిపోతున్నాడు. "నాన్నా! నాన్నా! వారి నెందుకు రచ్చకీడుస్తావ్? వారు నిన్నేం చేశారు? నాన్నా! నాన్నా!" అని లలిత తండ్రిని కేక వేసింది. కాని గోపయ్య వినుపించుకోకుండా వెళ్లిపోయాడు.

* * *

ఆనాడు లలిత యింటిచుట్టూ జనంమూగారు. తన పొరిగింటివాళ్ల కేదో ఆపద వచ్చిందని నరహరి లోపలికి వెళ్లాడు. లలిత ఏడుస్తూ గదిలో ఒక మూల కూర్చుంది. నరహరి ఆమెను ప్రథమ పర్యాయంగా చూచాడు. ఆమెకూడా అతనివైపు చూచింది. అతనికి ఆమె కళ్లల్లో దైన్యం అవుపించింది. అతనికి జాలి వేసింది. పోలీసు యిన్స్పెక్టరు గోపయ్యపెట్టెలోని బట్టలు, లలితపెట్టెలోని బట్టలు ఊదోక్క గంపాదా చూపిస్తూ చిందరవందరగా బయట పారేస్తున్నాడు. పెద్ద మనిషిలాగా అవుపించే దుస్తుల్లో గోపయ్య, మొగంలో నెత్తురుచుక్కలేకుండా చేతులు కట్టుకొని నిలబడ్డాడు. సోదాలో ఆచోకీ ఏమీ అగుపించలేదు. అయినప్పటికీ గోపయ్యను ఠాణాకు రమ్మనమని యిన్స్పెక్టరు గద్దించాడు. ఠాణాల్లో నిజం చెప్పకపోతే పోలీసులు చేసే అమానుషదృశ్యాలు గోపయ్య కళ్లకు గట్టాయ్. "అయ్యా, నిర్దోషిని. నేనేం దొంగతనం చేయలేదు. నన్నువిడిచిపెట్టండి" అని బ్రతిమాలుకున్నాడు. నరహరి వంక దీనంగా చూచాడు నరహరి, యిన్స్పెక్టరూ స్నేహితులు. "సోదాలో ఆచోకీ దొంకనప్పుడు అతన్ని ఠాణాకు తీసుకెళ్లడం అన్యాయంరా! గోపయ్యను వదలిపెట్టరా!" అని నరహరి మిత్రుణ్ణి కోరాడు. "హరీ! వాళ్ల సంగతి నీకు తెలియదురా! వీడికొకసారి బుద్ధిచెప్పాలి"—"ప్లీజ్! ఈదఫాకు వదిలేయ్" అని నరహరి మిత్రుణ్ణి గట్టిగా కోరాడు. ఇన్స్పెక్టరు గోపయ్య నుద్దేశించి అన్నాడు: "ఏయ్! జాగ్రత్త! మావాడిమొగం చూచి వదలిపెడుతున్నా. నీవు చేసే దళారీతనాలు వగైరా నేకని పెడుతూనే ఉన్నా" అని యిన్స్పెక్టరు పలికి వెళ్లిపోయాడు. లలితగోపయ్యలు తమ కృతజ్ఞత వెల్లడించారు. ఆ దృశ్యం లలిత కిప్పుడు జ్ఞాపకానికొచ్చింది. తన తండ్రి యీనాడు విశ్వాసం లేకుండా నరహరిని నిష్కారణంగా రచ్చకీడుస్తానని పలికి వెళిపోవడం ఆమె మనస్సుకు చాలా బాధ కలిగించింది.

నర—లలితా! ఎందుకు భయపడతావ్! నన్నెవ్వరూ రచ్చకీడ్చలేరు. ఈశ్వినా భయం లేదు......నీవొంట్లో ఎలా ఉంది?"

లలిత—నావొంట్లో కొంచం నెమ్మదిగానే ఉంది. నామూలాన మీకు......"

నర—లలితా! పిచ్చిదానవు. నీవేం బాధపడకు ...డాక్టర్ ఏమన్నది?"

లలిత—ఆమె 'జబ్బు నయమవుతుంది. కాని...... అని లలిత మాట్లాడలేకపోయింది. పొంగివచ్చే దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది.

నర—లలితా ఏడవకు! నీకు సహాయం చేయడానికి నేనున్నా. సంకోచించకు. చెప్పు.

లలిత—ఏం చెప్పను. నా దౌర్భాగ్యపు తండ్రివల్ల నాజీవితం మట్టిపాలయింది...... నే నిప్పటికయినా ఒకచెట్టునీడ నాశ్రయించితే మంచిదని డాక్టరమ్మ చెప్పింది. ఈమాటే మీరు అనేకపర్యాయాలు చెప్పారు. కాని నాతండ్రి ......నేను బ్రతికి బట్టకట్టేకంటే యీ హాస్పిటల్లో మరణించడం మేలు. నేను బయటకొస్తే ఆ పెను భూతం నన్ను బ్రతకనిస్తుందా? అని పలికి రెండుచేతులు ముఖానికడ్డుపెట్టకొని ఏడ్చింది. నర్సు వచ్చింది. "టయిమయింది. మీరు వెళ్లండి" అని నర్సు హాస్పిటల్లోకి రోగులను చూడ్డానికి వచ్చినవాళ్లతో చెప్పుతోంది. నరహరి అన్నాడు:

నర—లలితా! విచారించకు! నేను తప్పకుండా నీకొక మర్గం చూపిస్తా! జీవితంపై నిరాశబూనడం మానవజాతికి పిరికితనం. తొందరపడకు. నే వెళ్లొస్తా లలితా. లలిత నమస్కారం చేసింది.

* * *

"చూశావులే కొంతమ్మోదినా! నరహరిగారి నిజస్వరూపం బయటపడింది. ఇంకా వెర్రిలో పడ్డావు. ఎన్ని సార్లు నీతో చెప్పలేదు—అలను ఆ యింట్లోంచి బయటకు రావడం చూచి. ఇప్పుడు విను గోపయ్యమాటలు."

"అవునే కామమ్మోదినా! ఆ ముతకబట్టలు ఆ కవిత్వం, ఆ ఉపన్యాసధోరణి, ఆ శ్రీరంగనీతులూ వింటుంటే నిజమే అనుకున్నాం. పరోపకారంకోరకు త్యాగం చేసే మనిషనుకొన్నాం. పొరిగింటివారికి సహాయం చేయాలట! ఇదే కాబోలు సాయం?"

"ఏమే! వెంకమ్మా! మట్లాడవేం రాయి కొట్టినదానిలాగ! ఆ ముండవచ్చి యింట్లో కూర్చుంటే దానితో సిగ్గూ బిడియం లేకుండా మాట్లాడుతుంది నరహరిగారి యిల్లాలు. ఆమెకయినా బుద్ధి ఉండొద్దూ బజారుదాన్ని యింట్లోకి రానివ్వడానికి. అయ్యో! ఎక్కడయినా ఉందా యీ విపరీతం?"

"ఆయనకు జ్ఞానం ఉండక్కర్లేదటే సుబ్బమ్మక్కా! నిక్షేపంలాంటి భార్య, బిడ్డలు ఉండగా ఇదేం పోయేకాలం. వాడకట్టులో యిలాంటి వేరుపురుగులు మీదపడ నీళ్లు జల్లాలే."

ఈ విధంగా, గోపయ్య టాం, టాంతో వాడకట్టులోనివారంతా ఆ వాడలో గౌరవప్రతిష్ఠలు సంపాయించుకున్న నరహరినిగురించి అనుకోవడం ఆనాడే మద్రాసునుంచి వచ్చిన స్నేహితుడు ఈశ్వర్ విన్నాడు. అతని చెవులు వినలేకపోయాయి. మనస్సు నమ్మలేకపోయింది. తాను లక్షాధికారి. చెడుసహవాసం వల్ల, త్రాగుడు, జూదం, వ్యభిచారం బాగా అలవాటుపడ్డాయి. ఉన్నదంతా నాశనమై బిక్షాధికారి అయ్యాడు. అదృష్టవశాత్తు అతనికి నరహరికి స్నేహం కలసింది. అతనితో స్నేహం సన్నిహితమయిన కొలదీ తన చెడు అలవాట్లు దూరమవుతూ వచ్చాయ్. తాను చివరకు పశ్చాత్తాపంతో సన్మార్గంలో బడేట్టు చేశాడు నరహరి. ఈశ్వర్, గురులవాట్లకు స్థానమనుకొనే సినిమారంగంలో చాలాకాలంనుంచి పని చేస్తున్నాడు నటుడుగా. దురలవాట్లలోతు తెరిగి వినిగత్తిపోవడంవల్ల దుర్గుణా లతనికి దూరమయ్యాయి. తనంతటి చెడ్డవాణ్ణే మంచివానిగా మార్చగలిగిన నరహరి యీనాడు చెడిపోయాడంటే ఈశ్వర్ నమ్మలేకపోయాడు. లోకులు యిలాంటి వాదలు వేయడం పరిపాటే అని మళ్లా అనుకున్నాడు. కాని చింతామణి నాటకం ఈశ్వర్ యింకా మరచిపోలేదు. నరహరి బిల్వమంగళుడికంటె గొప్పవాడా? ఏమో! అని ఆలోచిస్తూ నరహరి యింటికి వచ్చాడు. ఈశ్వర్‌ను చూచీ చూడ్డంతోనే నరహరిచిన్నకొడుకు "అమ్మా! అమ్మా! మద్రాసునుంచి మామయ్య వచ్చాడే" అని అరచి ఈశ్వర్ చేతిలోని బొమ్మలు, బిస్కట్లు రెండు చేతుల్తో అందుకొని క్రింద జారిపోయిన బిళ్లలు ఆదుర్దాతో ఏరుకుంటున్నాడు. కొడుకు కేక విని సుగుణ బయటకొచ్చింది. "రా అన్నయ్యా! కాళ్లు కడుక్కొని లోపలికి రా అన్నయ్యా! కులాసాగా ఉంటున్నావా?"

ఈశ్వర్ కాళ్లుకడుక్కొని లోపలికి వచ్చి కూర్చున్నాడు.

ఈశ్వ—ఇప్పుడే వస్తున్నానమ్మా. అంతా క్షేమంగా ఉన్నారా? వాడికి ఎన్నిసార్లు ఉత్తరం వ్రాసినా జవాబుండదుకదా! లాభం లేదనుకొని బయల్దేరా — మిమ్మందరినీ ఓ పర్యాయం చూచి వెళ్దామని"

తాను తెచ్చిన సినిమాఫొటోలు, పత్రికలు టేబిలుమీద పడేశాడు. సాళ్లు కారుస్తూ సుగుణకొడుకు బొమ్మలు చూడ్డానికి పుస్తకాలన పరివేష్టించాడు.

ఈశ్వర్—బావెక్కడి కెళ్లాడమ్మా? విన్నావామ్మా? మనవాణ్ణిగురించి వాడకట్టులో ఏమనుకొంటున్నారో?

సుగు—లోకులు కాకులన్నయ్యా! పాపం ఆమెకు జబ్బుగా ఉండి హాస్పిటల్లో ఉంది. ఆమెను చూడ్డానికి వెళ్లొచ్చారు. దాంతో..

ఈశ్వ—ఎవరమ్మా ఆమె? అంటూండగానే నరహరి వచ్చాడు.

"అమ్మా నాన్నొచ్చాడే" అని సాంగ కారుతున్న మొగంతో కొడుకు గబగబా తండ్రిచంక ఎక్కాడు.

* * *

ఇద్దరు స్నేహితులూ కృష్ణానదీ తీరానికెళ్లారు మానవజీవితంలోని ఒడుదుడుకుల్లాగ ఉన్నయ్ యిసుకపొరలు. కరువుతో వాడిపోయిన మనిషి మొగంలా గవుపిస్తోంది ఆ నీరులేని కృష్ణ!

నర—ఈశ్వర్, మంచి సమయంలో యిక్కడికి వచ్చావంటే నమ్ము.

ఈశ్వ—అవునవును. సంఘం నిన్నాడిపోసకొనే మాటలు వినడానికొచ్చా. ఎవరో య్ హాస్పిటల్లో ఉన్న స్నేహితురాలు.

నరహరి లలిత కథ చెప్పడం ప్రారంభించాడు. కొంతవరకు చెప్పాడు. ఆశ్చర్యంతో ఈశ్వర్ అడిగాడు—"అప్పుడు నీవేం చేశావ్?"

నర—రాత్రి 12 గంట లయింది అప్పుడు. వెళ్లి గోపయ్య యింటితలుపులు కొట్టా. కూతుర్ని కొడుతున్నవాడల్లా ఆగి నెమ్మదిగా వచ్చి తలుపు తీశాడు. నన్ను చూడగానే స్తంభించిపోయాడు. నమస్కారం చేసి ఏమో చెప్పబోయాడు తలుపుదగ్గరే నిలబడి. నేను లోపలికి తిన్నగా లలితదగ్గర కెళ్లా. దెబ్బలు తిని నేలమీద పడి యేడుస్తోంది. తను రక్షించమన్నట్లు దీనంగా నా కళ్లల్లోకి చూచింది లలిత. ఆమె గాజులన్నీ ముక్కలయి గదిలో చిందరవందరగా పడిఉన్నాయ్. చేతులనుండి రక్తం కారుతోంది. ఇదంతా చూచి నాకు బాగా కోపంవచ్చింది. "గోపయ్యా! నీవేమో పెద్దమనిషి వనుకున్నా. ఇలాగేనా కుమార్తెను కొట్టుకొనేది. నీ సంగతి పూర్తిగా నా కర్థమయింది. సంసారుల వాడకట్టులో యీ నీచమయిన పని సహించరానిది. నీవు పెద్దవాడివి, కండపుష్టి కలవాడివి. కాయకష్టం చేసి నాలుగు డబ్బులు సంపాయించుకొని, నిన్ను నీవు పోషించుకోవచ్చు. నీ కుమార్తె నెవరికైనా యిచ్చి పెళ్లి చెయ్. అంతేకాని యిదేం సానికొంప! ఇలా

(18 వ పేజీ చూడుడు)

రాళ్లు అమర్చిన రిస్టువాచి రు 20/8



స్విస్‌మేడ్. సరిగా టైంచూపును. ప్రతిదీ 3 ఏళ్ల గ్యారంటీ. గుండ్రం లేక చతురం క్రోమియం కేసు రు. 20/8 మేలిరకం రు. 25/- బిల్లపరుపు ఆకారం క్రోమియంకేసు రు. 30/- రోల్డుగోల్డు (10 సం. గ్యారంటీ) రు. 55/- 15 రాళ్ల క్రోం కేసు రు. 38/- 15 రాళ్ల రోల్డుగోల్డు రు. 75/- రెక్టాంగ్యులర్, వంపుగలది లేక టాను ఆకారము క్రోమియం కేసు రు. 42/- మేలిరకం రు. 45/- రోల్డుగోల్డు (10 సం. గ్యారంటీ) రు. 60/- రోల్డుగోల్డు 15 రాళ్లు రు. 80/- అలారం టైంపీసు : ధర రు. 18/-, రు. 22/- పెద్దసైజు రు. 25/- పోస్టేజి ఉచితము. ఏరెండు కొనువారికైనా పోస్టేజి ఉచితము

H. DAVID & CO.,
Post Box No. 11424, CALCUTTA

బాలానందం

(15 వ పేజీ తరువాయి)

"మహారాజా! మహారాజా! అది నేను వ్రాయలేదండి, ఇంకా కావలిస్తే చూడండి, అడుగున సంతకం కూడా ఏమీ లేదండి" అని మొఱ పెట్టుకున్నాడు అరకుజాకీ.

"సంతకం లేదంటే మోసం చేద్దామని వ్రాసిఉంటావు. న్యాయంగా వ్రాసేవాడివైతే సంతకం ఎందుకు చేయవు? కాబట్టి నీ తప్పే మరీ బాగా ఋజువౌతుంది" అని రాజు సభవంక సగర్వంగా తిరిగి చూశాడు. రాజుగారి తెలివితేటలకు సభ్యులు చప్పట్లు చరిచారు.

"ఇంకేం! జాకీగాడిమీద నేరం ఋజువయింది" అంది రాణీ.

పాపకు ఈ అన్యాయం చూస్తే కోపం వచ్చింది.

"ఏం ఋజు వవలా! అసలు కాగితంలో ఏముందో అన్నా చూడకుండా, ఏమిటా తీర్పు?" అని గట్టిగా గదమాయించింది పాప. తెల్లకుందేలు కాగితం మీద ఉన్న పద్యాలు చదవటం మొదలుపెట్టింది.

ఆకతాయి కోతులన్ని
ఊక పోగు చేసికొంటె
కాకిమూక చుట్టు చీ
కాకు పరిచెనూ...
ఒకటి తెచ్చి, రెండు ఇచ్చి,
ఒకటి రెండు మూడు తెచ్చి,
మూడు మళ్లీ వెనక కిస్తె
మూడె నింతకూ"

"ఇంకేం? ఈ సాక్ష్యంతో నేరం ఋజువై పోయింది" అన్నాడు రాజుగారు. పాప అప్పటి కప్పుడే చాల పొడుగయిపోయింది. అందుచేత ఎవళ్లన్నా భయం లేకుండా పోయింది.

"నా మొహంలాగుంది. ఏమీ కాలే, అర్థంపర్థం లేని పద్యాలు—ఏమిటా పద్యాలు? అసలు ముందు దాని అర్థం ఏమిటో చెప్పండి, నలుసంత కూడా అందులో ఏమీ అర్థం లేదు. ఊ!" అంది.

పంచాయితీ దారులంతా "నలుసంత కూడా అర్థం లేదని నమ్మతూంది" అని వ్రాసుకుంటున్నారు.

"సరే, అర్థమే లేకపోతే బ్రతికే పోయాము. అర్థం ఏమిటా అని తల కాయ పగలగొట్టుకో అక్కర్లేదు" అన్నాడు రాజుగారు. అని "అయినా చూద్దాం"అని కాగితం తిప్పి చూస్తూ—

"నువ్వు ఊక తెచ్చావా?" అని జాకీగాడిని అడిగాడు.

"నేను కోతిమూకనా మహాప్రభూ?" అన్నాడు జాకీ.

"కోతి వెధవ్వే తే, అంతవరకూ నిజమే. తర్వాత్త చూద్దాం. ఒకటి తెచ్చి, రెండు తెచ్చి—ఓ! ఎందుకూ, ఇది కజ్జికాయల విషయమే" అన్నాడు గొప్పగా రాజుగారు.

"కాని అన్నీ ఇచ్చేశాడని పద్యంలో ఉందిగా" అంది పాప.

"అవునూ! అవుగో అక్కడ లేవూ?" అంటూ రాజుగారు, తనే నెగ్గిన సంతోషంతో కజ్జికాయలవంక చూపించాడు.

"సరే, పంచాయితీదార్లు తీర్పు చెప్పండి" అన్నాడు రాజుగారు.

"కాదు. తీర్పు తర్వాత చెప్పవచ్చు, ముందు శిక్ష చెప్పండి" అని అరిచింది రాణీ. పాపకోపంతో "ఏడిసినట్టే ఉంది. తీర్పు చెప్పకుండా శిక్ష ఏమిటి?" అని అరిచింది.

"నోర్మూయ్!" అని గదమాయించింది రాణీ.

పాపకూడా కోపంతో "నువ్వే నోర్మూయ్" అని కేక వేసింది.

"ముందు దీని తల కొట్టేయండి" అని అరిచింది రాణి.

పాప అప్పటి కప్పుడే తన మామూలు ఎత్తుకు ఎదిగిపోయింది.

"ఏడిశావులే, నువ్వంటే ఎవళ్లకీ లెఖ్ఖ! మీరంతా వట్టి పేకముక్కలే! అంతే" అంది.

పాప ఆ మాట అనేటప్పటికి, పేక ముక్కలన్నీ ఎగురుకొంటూ పాప మీదికి వచ్చి పడ్డాయి. పాప సగం కోపంతోటీ సగం భయంతోటీ ఒక్క కేకవేసి, వాట్లను కొట్టేందుకు చేతులు విసుర్తూ కళ్లు తెరిచింది.

* * *

తీరా చూస్తే తను తోటలో దారువు పక్కన చెట్టునీడను అక్కయ్యఒళ్లో తల పెట్టుకొని పడుకొని ఉంది. చెట్టు నుంచి రాలిన ఎండుటాకులు కొన్ని పాప మొహం మీదుగా ఎగురుతున్నాయి.

"పాపా! లేఅమ్మా! ఇంతసేపు నిద్ర పోయావేం?" అంటూ వాళ్ల అక్కయ్య పాపను లేపి కూర్చోపెట్టింది. పాప తన కల అంతా అక్కయ్యతో చెప్పింది. అక్కయ్య ఆ కల చాలా బాగుందని, "పద, ఇంట్లోకి పద. ఫలాహారానికి వేళ అయింది" అని పాపను పంపించింది. పాప సంతోషంతో పరుగెత్తుకొంటూ ఇంట్లోకి వెళ్లిపోయింది."ఈఅమాయిక సంతోషమే, హాయే, మా పాపకు జీవితం పొడుగునా ఉండాలి"అని అక్కయ్య దీవిస్తూ పాపవెంట వెళ్లింది.

సమాప్తం.

పతిత

(11-వ పేజీ తరువాయి)

చేసినట్లయితే మిమ్మల్ని యీ వాడకట్టునుండి తరిమివేయాల్సివస్తుంది". అని గోపయ్యను కోప గించా. గోపయ్య మాట్లాడలేక పోయాడు. అప్పటినుంచి లలితను రాగవచ్చి కొట్టడం తగ్గింది. అప్పుడప్పుడు లలిత యింటికి వెళ్తుండే వాడిని. లలిత వీధివెంగం చూడాలంటే పెద్ద పులిని చూచినట్లు భయపడేది. పొరపాటున ఎప్పుడయినా వీధితలుపు తెరిస్తే 'జూ' లో జంతువుని చూచినట్లే ప్రతివాళ్లూ చూడడం, చకచకలు పకపకలు. ఒకనాడు అన్నాను: "లలితా, నీ వింత పిరికిదానివేం? సంఘానికి నీవు అంత జడవడానికి కారణం నీకే తెలుసనుకుంటా. ఇరుగు పొరుగువాళ్ళింటికి వెళ్ళడానికి భయం దేనికి?" సంసారస్త్రీలతో నేను మాట్లాడడమే! నన్నెవరు ఏ యింటికి రానిస్తారు నరహరిగారూ?" అని లలిత అనేది. "మా సుగుణ చాలామంచిది. మా యింటికి రా లలితా!" అని అన్నా. ఒకనాడు లలిత మాయింటికి వచ్చింది. వాడకట్టులో తుఫాను చెలరేగింది. తలోమాట సుగుణను, నన్ను, లలితను అన్నారు. మేం లెఖ్ఖించ లేదు. కాని, లలిత బాధపడింది. తన్ననినందుకు విచారపడలేదు కాని తనమూలంగా సుగుణకూడా మాటలు పడవలసివచ్చినందుకు విచారపడింది. అది గ్రహించి సుగుణ "లలితా! నీవు లోకులకు భయపడవద్దు. మాయింటికి ప్రతిదినం రా!" అని గట్టిగా చెప్పింది. లలిత రోజూ మాయింటికి వచ్చేది. చీకటిరాత్రి...భయంకర రూపాలు... భయం...ఎంతో భయం. ఇది ఆమె నిత్యజీవితంలోని రాత్రులు. క్రమేణా ఆ భయం మాయమయి పోయింది. సుగుణ ఆమెను, ఒక మనిషి నిలిచేట్టు చేసింది. లలితలో అద్భుతమైన పరివర్తన. ఆమె తండ్రిని ఎదిరించేది. ఒక్కొక్కప్పుడు సుగుణవద్ద పడుకొనేది. లలితకు చదువు రాదు. వొచ్చేట్టుగా చేసింది సుగుణ. లలిత ఎవరినైనా వివాహం చేసుకోవడానికి నిశ్చయించుకుంది. కాని తండ్రి పెనుభూతంలా అడ్డు నిలిచాడు. దురదృష్టవశాత్తు ఆమె జబ్బున పడింది. ఆమెను హాస్పిటల్లో చేర్పించికూడా నేనే. ఇప్పుడామె క్రమేణా ఆరోగ్యం కోలుకుంటోంది. కాని ఏం ప్రయోజనం? ముందు నుయ్యి, వెనుకగొయ్యి లాగుంది ఆమె అవస్థ. ఆ మారంలో అవుపించే చీకటివెలుగుల సంధ్యలా ఉంది ఆమె యిప్పటి జీవన్మరణసంధ్య.

లలితకథ విన్న ఈశ్వర్ గుండె ద్రవించింది. "ఆ అమ్మాయి ఎవరినైనా పెళ్ళి చేసుకోకూడదూ?"—"చేసుకోవచ్చు! కాని చేసుకొనేవాళ్ళెవరు?" అని నరహరి పలికాడు. ఈశ్వర్ దీర్ఘంగా ఆలోచించాడు. అతని కేదో విషయం జ్ఞాపకానికి వొచ్చింది. అతని కింకా విచారం కలిగింది. పరిత్యక్తవనితాలోకాన్ని, పతనమైపోతోన్న స్త్రీజాతిని కాపాడడంకంటె మానవసేవ వేరే లేదు. ఈ ఆలోచన ఈశ్వర్‌కు తట్టింది. అతను లలితను పెండ్లి చేసుకోడానికి నిశ్చయించుకున్నాడు. "హరీ! నేనా అమ్మాయిని పెళ్లిచేసుకుంటారా!" అని గంభీరంగా ఈశ్వర్ పలికాడు. నరహరికి ఆశ్చర్యం కలిగింది. "నిజంగానేనా!"అని నరహరిఅన్నాడు."నిజమే" నని ఈశ్వర్ ఉద్ఘాటించాడు. నరహరికి చాలా ఆనందం కలిగింది. తన భుజాలపై నుండి ఒక బరువు దిగిపోయినట్లయింది. ఎక్కడో పాతాళలోకానికి దిగబడిపోయిన ఓ అనాథ బాలికను పైకి లాగి రక్షించినట్లు ఆనందించాడు. ఆ శుభవార్త లలిత కందజేయాలని నరహరి మిత్రునితో హాస్పిటల్‌కు బయల్దేరాడు. "తనతోటివనితకో శుభవార్త" అని కృష్ణమ్మ ఉన్న నీటిలో నేనొయ్యారపు నడకలు నడిచింది.

* * * *

ఇద్దరు మిత్రులూ హాస్పిటల్‌వైపుకు వెళ్తున్నారు. ఇద్దరు పోలీసులు భుజాలమీద తుపాకులు పెట్టుకొని వస్తున్నారు. వాళ్ళిద్దరిమధ్య చేతికి సంకెళ్ళతో గోపయ్య నడుస్తున్నాడు. గోపయ్యకు డబ్బు వచ్చే మార్గం అవుపించలేదు. సారాయి లేకపోతే పిచ్చెత్తినట్లుండేది. అంచేత చిన్నపిల్లల్ని మిఠాయి కొనిపెడతానని మోసగించి వాళ్ళదగ్గరి వస్తువులు కత్తిరించడం మొదలుపెట్టాడు. ఆనాడు ఓ ఆడపిల్లను, బొమ్మ తీస్తానని మాయచుచ్చి కాలవగట్టుకు తీసుకొచ్చాడు. బలవంతంగా వస్తువులు తీస్తున్నాడు. ఆ పిల్ల కేకలువేసింది. అతను ఆ పిల్ల పీక నులిమేసి వస్తువులు తీస్తుండగా, ఆ పిల్ల కేకలు విన్న కొందరు వచ్చి గోపయ్యను పట్టుకున్నారు. పోలీసుల కప్పగించారు. వాళ్లతని బేడీలు వేసి ఠాణాకు తీసుకెళ్తున్నారు. గోపయ్య నరహరిని చూడగానే తల వంచుకున్నాడు. "నీవు పెద్దవాడివి. కండపుష్టి కలవాడివి. ఏ కాయకష్టంచేసినా నాలుగు డబ్బులు సంపాయించుకొని నిన్ను నీవు పోషించుకోవచ్చు" అని నరహరి పలికిన మాటలు జ్ఞాపకానికొచ్చాయ్. అతని కళ్లల్లో నీళ్ళు తిరిగాయ్. గోపయ్య చేయెత్తి నరహరికి నమస్కారం చేశాడు. ఎంతటి దౌర్భాగ్యుడయినా, పొరుగింటి గోపయ్యకు కష్టం వచ్చినందుకు నరహరి హృదయంలో బాధపడ్డాడు.

నరహరి, స్నేహితునితో హాస్పిటల్‌కు వచ్చాడు. డాక్టరమ్మ అనుజ్ఞతో లోపలికి వెళ్లారు. లలిత బెడ్‌దగ్గరకు వెళ్తున్నారు. అడుగుల శబ్దంవిని, తన కారోగ్యం ప్రసాదించి తల్లిదండ్రుల ప్రేమను మరపించిన నర్సు, టెంపరేచర్ చూడ్డానికి వస్తున్నదని భావించి లలిత కళ్ళు తెరచింది. ఆశ్చర్యం......ఆమె చకితురాలయింది.. ..."నరహరిగారు...నరహరిగారు... ఇక్కణ్ణుంచి వెళ్లిపోండి. అతన్ని యిక్కడనుంచి తీసుకొనివెళ్లిపోండి. కుదుటబడుతున్న మనస్సును చెదరగొట్టకండి..." అని లలిత పలికింది. నరహరి నిశ్చేష్టుడై నిలబడిపోయాడు. ఈశ్వర్ లలితను చూడగనే స్తంభించిపోయాడు. "వేణీ!...వేణీ..." అని దీనంగా పలకరించాడు. నరహరి కర్థం కాలేదు. ఇద్దరినీ ఆశ్చర్యంతో చూస్తున్నాడు. "వేణీ! వేణీ! నన్ను క్షమించవూ? నేను నీకు తీరని అన్యాయం చేశాను. నన్ను మన్నించు వేణీ!" అని ఈశ్వర్ లలిత బెడ్‌దగ్గరకెళ్లి ప్రాధేయపూర్వకంగా అడిగాడు. "ఈశ్వర్! నన్ను పలకరించకు. నీవు యిక్కడనుంచి వెళ్లిపో. మానిపోయిన పుండును రేపకు. నీకు పుణ్యముంటుంది" అని లలితఅన్నది.

ఈశ్వ—వేణీ! పశ్చాత్తాపంతో కృశించిన నా గుండెను చూడు! నరహరివల్ల నీవు పడిన కష్టాలు విన్నా. తగిలిన దెబ్బకే గాయం తగిలినట్లయింది. చివరికి నిన్ను కలుసుకోగలిగా. నేను నిన్ను పెళ్లాడతా వేణీ!

నర—"అవును లలితా! ఈశ్వర్ నా ప్రియమిత్రుడు. నీవు ఎవరో తెలిసికోకుండానే ఓ పరిత్యక్తను పెళ్లిచేసుకుంటానికే యిక్కడకు వచ్చాడు. మీ యిద్దరికీ పూర్వపరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదివరలో అతను నీ కేదైనా అన్యాయం చేస్తే మన్నించు. మీ యిద్దరి వివాహం మా యింట్లో రేపు ఆదివారంనాడే.

లలిత ఏమో అనబోయింది. కాని నరహరి చిరునవ్వుతో "ఇక నీ వేం మారు పలకవద్దు" అని లలితమాట కడ్డొచ్చాడు. లలిత మాట్లాడలేక పోయింది. పూర్వం ఈశ్వర్ జమీందారుగా ఉన్న రోజులు, అతను ఆమెను పెళ్లాడతానని చేసిన బాసలు, ఆ బాసలకే తను సతీత్వాన్ని అవివాహితగనే పోగొట్టుకొంది—అత నెంతో ప్రేమగా ఉన్న రోజులు జ్ఞాపకానికొచ్చాయ్. కాని మోసం చేశాడు. ఈనాడు పశ్చాత్తాపపడ్డాడు. ఎండిపోయిన మ్రాను మళ్లా చిగిర్చింది. ఇంకిపోయిన జలం మళ్లా ఊరింది. లలిత కంటివెంట ఆనందబాష్పాలు రాలాయి. ఈశ్వర్ ఆమెను చేబట్టాడు. కస్తూరిబా హాస్పిటల్ ప్రశాంతవాతావరణం ఆ యిద్దరి హృదయాల్లో, వారి జీవితబాటలో నెలకొన్నది.

భవిష్యద్వాణి

నీ విషయమై 1948 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ మీ సరియైన చర్య గురించిన్నీ మీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ మీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితీ మూలముగా మేము గుణించి, మీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచెయు విధానము కూడా తెలుపుడుచేయడమగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి,
(ఎ. బి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI,
(A. B. M.) KARTARPUR (E. P.)